# Official Spokesperson's response to media queries on the the issuance of a Joint Declaration between the Afghan and US Governments in Kabul and signing of the US-Taliban Agreement in Doha

February 29, 2020

## కాబూల్‌లో అఫ్ఘాన్, అమెరికా ప్రభుత్వాల సంయుక్త తీర్మానం జారీ మరియు దోహాలో అమెరికా-తాలిబాన్ మధ్య ఒప్పందంపై సంతకాలు అంశాలపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఫిబ్రవరి 29, 2020

**కాబూల్‌లో అఫ్ఘాన్, అమెరికా సంయుక్త తీర్మానం జారీ మరియు దోహాలో అమెరికా-తాలిబాన్ మధ్య ఒప్పందంపై సంతకాలు అంశాలకు సంబంధించి మీడియా ప్రశ్నలపై అధికార ప్రతినిధి శ్రీ రవీష్ కుమార్ ఈ విధంగా స్పందించారు:**

“అఫ్ఘానిస్థాన్‌లో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని నెలకొల్పేందుకు; హింసాకాండకు ముగింపు పలికేందుకు; అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు; అఫ్ఘాన్ సారథ్యంలో, అఫ్ఘాన్ స్వంతమైన మరియు అఫ్ఘాన్ నియంత్రణలోని ప్రక్రియ ద్వారా దీర్ఘకాలిక రాజకీయ పరిష్కార మార్గం కనుగొనేందుకు తోడ్పడే అన్ని అవకాశాలకు మద్దతునివ్వాలన్నది భారత్ స్థిరంగా కొనసాగిస్తున్న విధానం.

అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం సహా అన్ని రాజకీయ వర్గాలు, ప్రజాస్వామ్య పక్షాలు, పౌర సమాజం ఈ అవకాశాన్ని స్వాగతించిన విషయాన్ని పరిగణనలోకి తీసుకున్నాం. ఈ ఒప్పందాల ద్వారా శాంతి, స్థిరత్వం నెలకొనగలదని ఆశిస్తున్నాం.

అఫ్ఘాన్ సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాల పరిరక్షణ జరిగేలా శాంతియుత, ప్రజాస్వామిక, సుసంపన్న భవిష్యత్ ఆకాంక్షలను సాకారం చేసుకునేందుకు అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం, ప్రజలకు పొరుగు దేశంగా భారత్ అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం కొనసాగిస్తుంది.”

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 29, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.